**6వ పాఠం** **జూలై 31-ఆగష్టు 6**

# విశ్రాంతి మరియు కుటుంబము

**సబ్బాతు మధ్యాహ్నము** **జూలై 31**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 34; ద్వితి 4:29; యెషయా 43:1; ఆది 39:1-6; 39:21-40:22.**

**కంఠతవచనం : "ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొని యున్నారు గనుక మీరు నీతి విరోధుల తప్పు బోధ వలన తొలగింపబడి మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండా కాచుకొని యుండుడి. మన ప్రభువును, రక్షకుడైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును, జ్ఞానమందును అభివృద్ధి పొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంత దినము వరకును మహిమ కలుగునుగాక. ఆమేన్." (2పేతురు 3:17,18).**

ఒక యౌవనస్తుడు గ్రామ వాతావరణమును పరిశీలనగా చూస్తున్నాడు. చివరికతడు తన అన్నలను కనుగొన్నాడు. చాలా దినములు వెతుకగా వారు కనిపించారు. అందుకతడు చాలా సంతోషముగా ఉన్నాడు. వారిని చూడగానే వారి యొద్దకు పరుగున వెళ్ళి పేర్లు పెట్టి పలుకరించాడు. ఆ సహోదరులు ఇతనివైపు చూచారు. వారి నేత్రాలలో ద్వేషమునిండి యున్న రూబేను ఆ దినమున వారి మధ్య లేకుంటే ఈ వృత్తాంతము వేరుగా ఉండెడిది. యోసేపును చంపవద్దని సహోదరులకు రూబేను చెప్పాడు. ఆ సహోదరులు యోసేపును కొద్దిగా కొట్టారు. అటు తరువాత అతనిని ఒక బావిలోనికి విసిరి వేసారు. కొంత సేపటికి ఆ సహోదరులలో ఒకడైన యూదాకు ఒక ఆలోచన వచ్చింది. వారి చిన్న తమ్ముడైన యోసేపును వదిలించుకొనుటకు అతనిని అమ్మివేస్తే కొంత డబ్బు కూడా దొరుకుతుందని అనుకున్నాడు. అందుచేత ఆ సహోదరులు యోసేపును ప్రయాణము చేసే వర్తకులకు బానిసగా అమ్మి వేసిరి.

ఆ కుటుంబములో అలజడి వచ్చింది. మన జీవితములో అనేక విషయాలను ఎన్నిక చేసుకొనవలసి వస్తుంది. మన కుటుంబ సంబంధాలు తరచుగా బాధాకరంగా ఉంటాయి. మనకున్న చెడు సహవాసాల వలన మన సంబంధాలలో గాయములేర్పడును. అలసిపోతాము. విశ్రాంతి అవసరమైన స్థితిలో ఉంటాము. మన కుటుంబాలలో విశ్రాంతి సమాధానమును ఏ విధముగా కనుగొనగలము? ఈ వారము యోసేపు కుటుంబమును గూర్చి అధ్యయనము చేయబోవుచున్నాము. ఆ కుటుంబమును చివరిగా దేవుడు ఏ విధముగా వారి గాయాల

నుండి స్వస్థపర్చెనో అనే విషయాన్ని మరియు వారి కనుగ్రహించబడిన విశ్రాంతి మరియు సమాధానము గూర్చి చదువుకొనబోవుచున్నాము.

**ఆదివారం** **ఆగస్టు 1**

## గృహములో కలతలు (ఆది 34)

ఆదికాండము 34లో దీనా వృత్తాంతమును చదవండి. దీనాకు సంబంధించిన కొన్ని సంఘటనలు జరిగిన సమయానికి యోసేపు ఒక బాలుడు. దీనా వృత్తాంతమును వినిన యోసేపు ఏవిధముగా బాధపడ్డాడు?

లేయా మరియు రాహేలు అక్కచెల్లెండ్రు (తోబుట్టువులు) వారిరువురు ఒకే పురుషుని యాకోబును వివాహము చేసుకున్నారు. యాకోబు కొరకు వారిరువురు పోట్లాడుకునేవారు. అదే స్వభావము యాకోబు యొక్క కుమారులలో పెద్ద వారైన 10 మందికి వచ్చింది. వారు యవనస్తులుగా ఉన్నపుడు షెకెము పట్టణములోని పురుషులందరిని చంపిరి. అందరికన్నా పెద్ద వాడైన రూబెను తన తండ్రి ఉప పత్నియైన బిల్హాతో నిద్రించెను. బిల్హా యాకోబు భార్యలలో ఒకరైన రాహేలు యొక్క దాసియై యున్నది. బిల్హా యాకోబు కుమారులకు తల్లియైయున్నది (ఆది 35:22). యాకోబు కుమారులలో వేరొకడు యూదా తన కోడలైన తామారుతో పోయెను. తామారు యూదాను మోసము చేసెను. యూదా తామారు వేశ్య అనుకొని ఆమెతో పోగా వారికి కవల బాలురు జన్మించిరి (ఆది 38).

యాకోబు తన కుటుంబములోని సమస్యలను తీవ్రతరం చేసుకున్నాడు. యోసేపునకు ఖరీదైన అంగీని బహుమానంగా ఇచ్చుట ద్వారా అతని యెడల యాకోబు ప్రత్యేక అభిమానము చూపిస్తున్నట్లు తన అన్నలందరు భావించి అసూయపడ్డారు. తరువాత యోసేపును ద్వేషించారు. ఆవిధముగా ఈ కుటుంబములో ఎన్నో కలతలు ఏర్పడ్డాయి.

హెబ్రీ 11:17-22లో వ్రాయబడిన విశ్వాస వీరులను గూర్చి చదువుడి. బైబిలు వీరుల జాబితాలో అబ్రహాము, ఇస్సాకు మరియు యాకోబు ఉన్నట్లు నీవు చూచితివా? వారి కుటుంబ కలతలను గూర్చి ఆలోచించుడి. ఈ మనుష్యులందరు ఎన్నో పొరపాట్లు చేసినవారే. అవును గదా? హెబ్రీ 11లో పేర్కొనబడిన విశ్వాసవీరుల జాబితాలో పౌలు ఈ మనుష్యులను ఎందుకు జతచేసెనో నీవు ఆలోచించావా?

ఆయనను సేవిస్తారని దేవుడు ఎన్నిక చేసుకొనిన ప్రజలు వారి జీవితములో ఎన్నో ఘోరమైన పొరపాట్లు చేసియున్నారు. అబ్రహాము ఇస్సాకు యాకోబులు విశ్వాసము ప్రేమ మరియు దేవునియందు నమ్మకము వంటి విషయాలను తీవ్రమైన పరిణామాల మధ్య నేర్చుకున్నారు. అందుచేత హెబ్రీ 11లోని జాబితా మనకు నిరీక్షణను కలిగిస్తుంది. దేవుడు

ఎన్నడు తన బిడ్డలను అపజయము పాలు చేయడు. వారిని రక్షించుటకు ఆయన ప్రయత్నము ఎన్నడు ఆగదు.

మీ సొంత కుటుంబములో మీకున్న కలతలు ఏమిటి? మన గతమును మార్చలేము. ఇపుడే మిమ్మలను పరిపూర్ణముగా దేవునికి ఆయన మార్గములకు సమర్పించుకున్నచో మీ కుటుంబమునకు భవిష్యత్తులో మేలు జరుగుతుంది.

**సోమవారం** **ఆగష్టు 2**

## ఒక నూతన దిశను ఎన్నుకొనుట (ద్వితి 4:29)

యోసేపు బానిసత్వములోనికి అమ్మబడెను. ఇప్పుడు ఐగుప్తుకు వెళ్ళే మార్గములో ఉన్నాడు. యోసేపును కొనుక్కొన్న మనుష్యులు దక్షిణమువైపు ప్రయాణము చేస్తున్నారు. కానాను దేశపు సరిహద్దులకు దగ్గరగా వెళ్ళుచున్నారు. యోసేపుకు అక్కడి కొండల ప్రాంతాలు కనిపిస్తున్నాయి. తన తండ్రి యొక్క గుడారము దూరముగా కనిపిస్తున్నాయి. యోసేపు లేని కారణమున యాకోబు ఒంటరివాడై బాధపడుతూ ఉంటాడు. తనను ఎంతగానో ప్రేమించిన తండ్రిని జ్ఞాపకము చేసుకొని యోసేపు దుఃఖిస్తాడు. దోతానులో తన సహోదరులు అతని యెడల ప్రవర్తించిన తీరును గూర్చి ఆలోచిస్తాడు. వారి యొక్క నిర్దయ చూపులు గుర్తుకొస్తున్నాయి. తనను ఒక బానిసగా అమ్మవలదని అన్నలను ప్రాధేయపడ్డాడు. అయితే వారు యోసేపును అవమానకరమైన మాటలతో హింసించారు. భవిష్యత్తును గూర్చి ఆలోచించేటపుడు తన హృదయము భయముతో నిండెను. అంతవరకు ఎంతగానో ప్రేమింపబడిన కుమారుడు యోసేపు. ఇపుడైతే ఒంటరివాడు. నిస్సహాయుడైన బానిస. ఎవరు అతనిని పట్టించుకోలేదు. స్నేహితులు లేరు. ఆయన వెళ్ళేవింతైన అన్యదేశములో ఏమి సంభవింపబోవుచున్నది? తన భయాన్నంతటిని గుండెలో దాచుకున్నాడు.

“అప్పుడు తన తండ్రి యొక్క దేవుని గూర్చి ఆలోచించాడు. యోసేపు బాలుడుగా ఉన్నపుడు దేవుని ప్రేమించి ఆయనకు విధేయుడై యుండాలని తండ్రి నేర్పించుట, తరచు తన తండ్రి గుడారములో కూర్చొనుట గుర్తుకు వస్తున్నాయి. యాకోబు తన గృహమునుండి పారిపోయేటపుడు ఆయనకు కలిగిన కలల గూర్చి తన తండ్రి చెప్పుచుండగా విన్న విషయాలు కళ్ళకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. తండ్రి దేవుడే తన దేవుడైయున్నాడని యోసేపు నమ్మాడు. ప్రభువునకు తన్ను సంపూర్ణముగా సమర్పించుకొనెను. ఐగుప్తు దేశములో ఇశ్రాయేలు దేవుడు తనకు తోడుగా ఉంటాడని ప్రార్ధించుకున్నాడు” –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 213.

యోసేపు ఒక బానిసగా ఐగుప్తునకు ప్రయాణములో ఉండగా తన గతముతో సమాధానపడుట ఆరంభించాడు. దేవుని వెంబడించాలని తీర్మానించుకుంటాడు కాబట్టి

అది అతనికి సాధ్యమైంది. అతనికి బలము వచ్చింది. అందుచేత యోసేపునకు విశ్రాంతి లభించింది.

**ద్వితి 4:29; యెహోషువ 24:15; 1దినవృత్తా 16:11; కీర్త 14:2; సామెత 8:10; యెషయ 55:6 చదువుడి. మనము దేవునికి సమర్పించుకునే విషయములో ఈ వాక్యాలు ఏమి బోధిస్తున్నాయి? దేవుని వెంబడించాలనే ఒక వ్యక్తి గత తీర్మానమును ఎందుకు తీసుకోవాలి?**

నీకు విశ్రాంతి మరియు సమాధానము కావాలా? యోసేపు వలె దేవునిని వెంబడిస్తానని వ్యక్తిగతముగా తీర్మానము తీసుకొనవలసియున్నది.

## మంగళవారం ఆగష్టు 3

## యదార్ధమైన స్వీయ విలువను తెలుసుకొనుట (యెషయా 43:1)

యోసేపు ఐగుప్తు దేశమును చేరిన తరువాత మరొకసారి అమ్మివేయబడ్డాడు. యోసేపును ఒక వింత దేశమైన ఐగుప్తునకు తీసుకొని వచ్చిన వ్యాపారులు ఫరో యొక్క రాజ సంరక్షక సేనాధిపతియైన పోతీఫరుకు అమ్మినట్లు ఆది 39:1 వివరిస్తుంది.

కుటుంబ స్నేహముల వాతావరణములో పిల్లలు పెరగడం చాలా ప్రాముఖ్యము. మన జీవితాలకు విలువ ఉందని అర్ధము చేసుకొనుటకు మన కుటుంబాలు సహాయపడును. యోసేపు ప్రత్యేకమైనవాడుగా తన ఇంటిలో పెరిగినట్లు అతడు నమ్మేవాడు. తండ్రియైన యాకోబును ఎంతగానో ప్రేమించిన ఆయన భార్య యొక్క పెద్ద కుమారుడు యోసేపు (ఆది 29:18) యాకోబునకు కూడా యోసేపు ప్రియమైన కుమారుడు. అతనికి అనేక రంగులు గల విచిత్రమైన నిలువుటంగీని కుట్టించెను (ఆది 37:3,4).

అయితే ఇపుడు యోసేపు ఏమయ్యెను? అతడొక బానిస, అతని యజమానులు అవసరమనుకున్నపుడు ఎపుడైనా వేరొకరికి అమ్మే అధికారము వారికుంది. యోసేపు జీవితము ఎంత త్వరగా ఎన్ని మలుపులు తిరుగుతుందో గమనించండి. మనము నేర్చుకొనవలసిన పాఠములను యోసేపు కూడా నేర్చుకున్నాడు. మన మెంత విలువైన వారమో అని ఇతరుల ద్వారా తెలుసుకోవలసి వచ్చినపుడు మన జీవితములో కష్ట కాలమును ఎదుర్కొనవలసి వస్తుంది. ఏమైయున్నామో మనకు తెలీదు. ఇతరులు మనల్ని పట్టించుకోరు. అందుచేత దేవుడు మనలను గూర్చి ఏమి ఆలోచిస్తాడో దానిని బట్టి మన విలువ ఏమైయుందో తెలుసుకో.

మనలో ప్రతి ఒక్కరిని దేవుడు ఏవిధముగా చూస్తాడు? జవాబు కొరకు యెషయ 43:1; మలాకి 3:17; యోహా 1:2; యోహాను 15:15; రోమా 8:14; 1యోహాను 3:1,2 చదువుడి.

దేవుడు మనలో ప్రతి ఒక్కరిని ప్రేమ మరియు కనికరముతో చూస్తాడు. మనంతట మనము చూడలేని మన సౌందర్యము, తలాంతులు నైపుణ్యతలను దేవుడు చూపిస్తాడు. మనము ఏమి కావాలని దేవుడు కోరుకున్నాడో దాని కొరకు ఆయన సిలువ మీద మరణించి యున్నాడనే సత్యమును బైబిలులో చూడగలము. మనము సిలువ వైపు చూసినపుడు పాపులమని చూపును. మనలను రక్షించుట కొరకు దేవుడు ఎంత గొప్ప మూల్యమును చెల్లించెనో సిలువ చూపిస్తుంది. దాని ద్వారా దేవుని దృష్టిలో ఎంత విలువైన వారమో కూడా చూపిస్తుంది. పాపము యొక్క అధికారము నుండి పాపము తీసుకొని వచ్చే నిత్య మరణము నుండి మనలను కాపాడాలని దేవుడు కోరుచున్నాడు.

**మనమేమైయున్నామో దానిని బట్టి మనము విమర్శించుకొని ప్రేమించు కొనవలసియున్నామని నేడు అనేక మంది చెబుతూ ఉంటారు. అయితే ఈ ప్రేమ ఎందువలన ఒక అబద్దమైయున్నది? మనల్ని సృజించిన వాని యొద్ద నుండి మనకు వెలుపలనుండి మన విలువ ఎందువల్ల రావలసియుంది.**

బుధవారం ఆగష్టు 4

**మూల్యం ఎంతైనా దేవునిని సన్మానించుడి (ఆది 39:1-6)**

ఐగుప్తు దేశములో యోసేపు యొక్క జీవితము సామరస్యముగానే సాగింది. యోసేపు తన జీవితమును దేవునికి సమర్పించుకున్నాడు. పోతీఫరు ఇంటి యొక్క విచారణకర్తగా యోసేపు యొక్క పనిని దేవుడు సఫలం చేసెను.

**పోతీఫరు గృహములో యోసేపు యొక్క జీవితమును దేవుడు ఆశీర్వదించినట్లు నీవెట్లు చూడగలవు? యోసేపు ఎవరితో పని చేసాడో వారితో అతనికున్న సంబంధము ఏవిధముగా ఉన్నది? అది మంచిదా? లేక చెడ్డదా? వివరించండి (ఆది 39:1–6 చదువుడి).**

పోతీఫరుతో యోసేపు యొక్క సంబంధము చాలా బాగుంది. తోటి పనివారితో కలిసి మెలసి పని చేసాడు. అయితే ఆ ఇంటిలో ఒకరికి విశ్రాంతి కొదువుగా ఉన్నది. యోసేపునకు కష్టం ఆరంభమైంది.

ఆ గృహములో యోసేపు ఎదుర్కొన్న కష్టం ఏమిటి? ఆ కష్టమును ఏవిధముగా ఎదుర్కొన్నాడు? ఆది 39:7–10 చదువుడి.

పోతీఫరు యొక్క భార్యతో యోసేపునకు సమస్య ఏర్పడినది. చెప్పాలంటే ఆమెకు చాలా పెద్ద సమస్య కలదు. ఆమె మనుష్యులను తన ఇష్టము వచ్చినట్లు ఉపయోగించి కొనవచ్చుననే ఆలోచనతో ఉంది. ఆమె యోసేపును ఉపయోగించుకోవాలనుకుంది. యోసేపు రూపవంతుడును సుందరుడువై యుండెను అని బైబిలు చెప్పుచున్నది. (ఆది 39:6) మనుష్యులు ఏవిధముగా కనిపిస్తున్నారనే విషయాన్ని గూర్చి బైబిలు తరచుగా మాట్లాడదు.

ఎందువలనంటే మనుష్యులు పై రూపమును లక్ష్య పెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును.

యోసేపు ఏమి చేసాడు? పోతీఫరు భార్య యొక్క దుర్మార్గపు ప్రవర్తనకు ఆమె కోరికలకు యోసేపు ఏవిధముగా జవాబిచ్చెను? యోసేపు బైబిలుకు విధేయుడైయున్నాడు. తాను పని చేయుచున్న స్థలములో ఉన్న మనుష్యులందరి యెడల ఏవిధంగా ప్రవర్తించాలనే విషయాన్ని గూర్చి దేవుని యొక్క వాక్యములో పొందుపర్చిన నియమములను యోసేపు అనుసరించాడు. బైబిలు నియమాలు కాలాన్ని బట్టి పాతగిల్లిపోయేవికాదు.

పోతీఫరు యొక్క భార్య ఆమెతో యోసేపును ఒక్కసారి మాత్రమే పాపము చేయించాలని కాకుండా పదేపదే ఆమెతో పాపము చేయాలని ప్రయత్నించింది. యోసేపు ఏమి చేయాలని ఆమె కోరుకుంటున్నదో దానిని ఎందుకు చేయలేదో వివరించాడు (ఆది 39:8,9) అతని ప్రణాళిక యోసేపునకు సరిగా పనిచేయలేదు.

ఇతర ప్రజల ప్రవర్తనను తాను నియంత్రించలేనని యోసేపు అర్ధము చేసుకున్నాడు. దేవునికి మహిమ కలుగునట్లు అతని చుట్టూ ఉన్న ప్రజలతో జీవిస్తూ వారిని ప్రేమించి వారి నమ్మకమును పొందాలని యోసేపు తీర్మానించుకున్నాడు. ప్రతి క్షణము దేవుడు తనతో ఉన్నాడని యోసేపు నేర్చుకున్నాడు. ఆ జ్ఞానము యోసేపును పాపము చేయకుండా సహాయపడినది.

**గురువారం** **ఆగష్టు 5**

## యోసేపు యొక్క జీవితములో మంచి చెడుల మధ్య యుద్ధము (ఆది 39:21; 40:22)

పోతీఫరు భార్యతో పాపము చేయుటకు నిరాకరించినందున యోసేపు కొన్ని బాధలను ఎదుర్కొన్నట్లు ఆది 39:11-20 చెప్పుచున్నది. యోసేపును జైలులో పెట్టారు. యోసేపు పోతీఫరు బానిస కాబట్టి ఆ క్షణములోనే అతడు యోసేపును చంపియుండవచ్చును. పోతీఫరు తన భార్యను నమ్మలేదని చూడవచ్చు. యోసేపును జైలులో ఎందుకు వేసాడు? భార్య అబద్ధము చెప్పినను పోతీఫరు తన మంచి పేరును, గౌరవమును నిలబెట్టుకొనుటకు యోసేపు మీద చర్యలు తీసుకొనాలి కాబట్టి ఆ విధంగా శిక్షించెను. ఇంత జరిగినప్పటికి "యెహోవా యోసేపునకు తోడైయుండెను" అని బైబిలు చెప్పుచున్నది (ఆది 39:21).

భూమి మీద జీవితము న్యాయముగా సాగిపోవుట లేదు. కొందరు వారి మంచి ప్రవర్తనకు గుర్తింపుకు ప్రతిఫలము పొందుట లేదు. దుర్మార్గము ఎల్లపుడు శిక్షించబడలేదు. అయితే యోసేపునకు ఒక మంచి వార్త వచ్చినది. జైలులో కూడా అతడు విశ్రమించవచ్చును.

నిజముగానే దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు. తన జీవితము ఎంత చెడును ఎదుర్కొనవలసి వస్తుంది. అతనికి నిజమైన న్యాయము జరుగలేదు. అందుకతడు దేవుని విడిచి పెట్టవలసిందే. కాని దేవుని విడువలేదు.

**జైలులో ఉండగా యోసేపు ఏమి చేసాడు. చుట్టూ ఉన్న మనుష్యులతో అతడేవిధంగా ప్రవర్తించాడు? ఎటువంటి వాడనని వారికి చూపించుకున్నాడు? ఆది 39:21; 40:22 చదువుడి.**

జైలులో యోసేపు ఇతర మనుష్యులకు సహాయము చేసాడు. తనకు సహాయమవసరమైనపుడు వారిని అడిగేవాడు. యోసేపు ఐగుప్తురాజు యొక్క పానదాయకుని సహాయమడిగెను. రాజు ద్రాక్షారసము త్రాగకముందు, ఆ ద్రాక్షారసము క్షేమకరమైనదే అని రుజువు చేయుటకు పానదాయకుడు త్రాగి రుచి చూస్తాడు. ఆ పానదాయకుడు అదే చెరసాలలో ఉండగా అతనికి ఒక కల వచ్చినది. ఆ కల భావమును యోసేపు పానదాయకునికి చెప్పెను. అతడు జైలు నుండి విడుదల పొందినపుడు తనకు సహాయము చేయమని యోసేపు కోరెను.

**స్నేహితుల ద్వారా ఇతరులతో మనకున్న సంబంధముల ద్వారా శ్రమలు మరియు బాధలు రావడానికి గల కారణమును గురించి పౌలు ఏమి చెప్పుచున్నాడు? (ఎఫెసి6:1-13 చదువుడి).**

మన స్నేహములు ప్రపంచ వ్యాప్తముగా దేవునికిని సాతానుకు మధ్య జరుగుచున్న యుద్ధమును చూపిస్తున్నవి. మానవులు పాపము చేసినప్పటి నుండి ఈ యుద్ధము జరుగుతూనే ఉంది. అనగా సంపూర్ణ స్నేహము, కుటుంబాలు లేవని అర్ధమగుచున్నది. ఈ బాంధవ్యాలను సాతానుడుపయోగించి జీవితాల యెడల దేవునికున్న ప్రణాళికను పాడుచేయుటకు ప్రయత్నిస్తున్నాడు. మన సొంత శక్తితో సాతానుకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరము లేనందున దేవునికి వందనస్తులమై యుండాలి (యాకోబు 1:5).

## శుక్రవారం ఆగష్టు 6

## అదనపు అధ్యయనం

యోసేపును గూర్చి మరియు పోతీఫరు భార్యను గూర్చి ఎలెన్ జి వైట్ ఈ విధంగా వ్యాఖ్యానించారు. “భూమి మీద జీవించే ప్రతి ఒక్కరికి యోసేపు ఒక మాదిరియైయున్నాడు. మనము అవసరములో ఉన్నపుడు దేవుడు సహాయకారిగా ఉంటాడు. దేవుని ఆత్మ కవచమువలె మనలను కాపాడును. పాపము చేయుటకు వీలుగా మన చుట్టూ అనేక విషయాలుండవచ్చును. పాపము చేయనని చెప్పుటకు అవసరమైన శక్తినిచ్చుటకు దేవుడున్నాడు. యోసేపు హృదయము మరియు మనసు మీద ఘోరముగా సాతానుడు దాడి చేసాడు. అయితే నేను

పాపము చేయనని యోసేపు నేరుగా చెప్పాడు. పాపము చేయకుండా ఉండుటకు తీసుకున్న తీర్మానము విషయమై చాలా బలముగా నిలబడ్డాడు. దేవునికి ఘనతను తీసుకొనివచ్చుటకు యోసేపు ఆయనను అంతగా నమ్మాడు. కొంతకాలము యోసేపు బాధలను అనుభవించాడు. అయితే బాధలతో కూడిన ఆ జీవితానుభవము, భవిష్యత్తులో ఇవే ఉన్నతమైన బాధ్యతలకు దేవుడాయనను సిద్ధపరుస్తున్నాడనుటలో సందేహము లేదు. అదేవిధముగా యోసేపు కూడా భవిష్యత్తు కొరకు సిద్ధపడుచున్నాడు. యోసేపు నిరపరాధి అని దేవుడు అందరికి తెలియపర్చాడు. యోసేపును రక్షించుటకు ఆ దేవుని ప్రణాళిక ప్రకారము కొంత కాలము చెరసాలలో సంరక్షించెను. తన హృదయమును కప్పి ఉంచే కవచము యోసేపునకుంది" ఎలెన్ జి వైట్, ది స్పిరిట్ ఆఫ్ ప్రోఫసి, సంపుట 1, పుట 132.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. సహోదరి ఆని ఈ మధ్యనే ఒక ప్రాంతీయ సంఘములో చేరింది. ఆమె భర్త క్రైస్తవుడు కాదు తన భర్తను ప్రేమిస్తున్నది. అయితే అతడు తన భార్యలో కనిపిస్తున్న మార్పులను బట్టి ఆమెను ప్రేమించుట లేదు. తన వివాహ బంధములో ఎదురయ్యే ఒడుదుడుకులను తట్టుకునేటట్లు బైబిలు నుండి ఆమెకు ఎటువంటి సలహాను ఇస్తారు?
2. అన్ని కుటుంబములకు సమస్యలుంటాయి. కొందరికి ఇతరుల కంటె ఎక్కువ ఉంటాయి. అన్ని కుటుంబాలు పాపులతో నిర్మింపబడినవే కుటుంబములోని సభ్యులందరు వారి సమస్యలను గృహములోనికి తెస్తారు. ప్రేమ, క్షమాగుణము మరియు ఇతరులకు సహాయపడే గుణముతో ఇతరుల సహాయపడుటకు బైబిలునియమాలు ఏవిధముగా సహాయపడును?
3. అనేక మందికి ఈ అనుభవము ఉండి ఉంటుంది. వారి జీవితాలలో కొన్ని విషయాలు సక్రమముగానే జరిగిపోవచ్చు. అయితే అకస్మాత్తుగా గొప్ప విపత్తు ఆ కుటుంబములో సంభవించవచ్చును. అన్ని మంచిగా ఉన్నా కొన్ని చెడ్డ సమయాలకు మనము ఏవిధంగా సిద్ధపడియుండాలి?

❖❖❖